# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 14 అక్టోబర్ 2024,
పేజీలు 04


బెల్లంపల్లి పీడిత ప్రజల గుండెల్లో

## గూడు కట్టుకున్న గుండా మల్లేష్

- బెల్లంపల్లి మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు నామకరణం చేయాలి -

గుండా మల్లేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుండా సమత



**బెల్లంపల్లి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:** అసమానతలు లేని సమాజం కావాలని తన జీవితాన్ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అంకితం చేసిన గుండా మల్లేష్ ఇప్పటికీ ఎప్పటికీ పీడిత ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారని గుండ మల్లేష్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుండా సమత అన్నారు. ఆదివారం రోజున బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే సిపిఐ శాసన సభ పక్ష నేత అమరజీవి గుండా మల్లేష్ నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని బెల్లంపల్లి చౌరస్తా దగ్గర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సొల్లు లక్ష్మి,గుండ సరోజ, డి.రామకృష్ణతో మరియు జిల్లా సెక్రటరీ రామడుగు లక్ష్మణ్, బొల్లం పూర్ణిమ, బియ్యాల పద్మ కలిసి మల్లేష్ విగ్రహానికి పూల మాలలు వేసి సమత నివాళులు అర్పించారు. అనంతరం సమత మాట్లాడుతూ శాసన సభ్యుడిగా నాలుగుసార్లు గెలిచి తీర్థ ప్రజలు అనగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానీయుడు గుండా మల్లేష్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్న బెల్లంపల్లి నియోజకవర్గాన్ని విద్యా వైద్య రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకై కృషి చేసిన ప్రజల మనిషి గుండా మల్లేష్‌ను నిరంతరం స్మరించుకునేందుకు బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డుకు గుండా మల్లేష్ నామకరణం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మిగితా... 3లో

## భక్తులతో కిటకిటలాడిన మహాలక్ష్మి దేవస్థానం

*నిర్మల్ అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్*
*నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ లో కొలువైవున్న శ్రీ మహాలక్ష్మిఆలయం దసరా పండగ సందర్భంగా శనివారం నాడు భక్తులతో కిటకిటలాడింది. విజయదశమిపర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణం నలుమూలలనుండి అధికసంఖ్యలో భక్తులు ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినైవేద్య ప్రసాదాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసినట్లు ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ తెలిపారు.*





## భైంసా,ముదోల్‌లో దుర్గాదేవి నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్** దుర్గ మాత విగ్రహాల నిమజ్జనంకు వెళ్ళే మార్గాల్లో సిబ్బందికి దిశా నిర్దేశనం. జిల్లా ఎస్పీ డా. జి జానకి షర్మిల భైంసా, ముదోల్‌లో ఆదివారం దుర్గా మాత విగ్రహాల నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంతంగా నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. భైంసా ,ముదోల్‌లో విగ్రహాలు వెళ్ళే మార్గాలను ఎస్పి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని అన్నారు.దుర్గా దేవి భక్తులకు ఇబ్బంది కలుగకుండా విగ్రహ వాహనాలకు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా చూసుకోవాలని భైంసా,ముదోల్ ఇన్స్పెక్టర్లకు సూచించారు.భైంసా,ముదోల్ ప్రాంతాలలో విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పి , అవినాష్ కుమార్‌ని అభినందించారు.ఈ బందోబస్తులో నిర్మల్ డిఎస్పీ గంగా రెడ్డి, భైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్, ముధోల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ నైలు, ఆర్ఐ లు రామ్ నిరంజన్,శేఖర్,రమేష్,రామ కృష్ణ,ఎస్ఐలు ప్రదీప్, సాయి కిరణ్,జిల్లా ప్రొబేషనరీ ఎస్ఐ లందరూ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## మందమర్రి పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ

**మందమర్రి టౌన్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.** విజయదశమి పండుగను పురస్కరించుకొని మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం సర్కిల్ సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ లు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి స్టేషన్ లో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు వేద పండితుల మంత్ర ఉచ్చరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్





రాజశేఖర్ లు మాట్లాడుతూ ఈ ఏడాది మండల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, సామరస్యమైన జీవితాన్ని ప్రజలు గడపాలని కోరారు. ఈ విజయదశమి మీకు విజయాన్ని అందించాలని, విజ్ఞానం, శాంతి సౌభాగ్యాలు కలగాలని సిఐ, ఎస్ఐ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో

## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

**ఉట్నూర్,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్** చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలో పర్యటించారు. ఈసందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ నివాసానికి వెళ్లి ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి వెడ్మ బొజ్జు పటేల్



ఘనస్వాగతం పలికారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో పటిష్ట పరిచి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన

## మాల సంఘం నాయకులు

**ఉట్నూర్,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆదివారం ఉట్నూర్ మండలం మాల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా



దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దళితుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నాయకులూ సుశీల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రాధాకృష్ణ మందిరం వద్ద కొలువు దీరిన దుర్గాదేవి అమ్మవారికి ఆదివారం ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. కాగా ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని



అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు.తదనంతరం ప్రధాన్ గూడాలో దుర్గాదేవికి పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,యూత్ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముకడే ఉత్తం ,మెస్రం నగ్నాథ్, ఏండి జహీర్ ,తుల్సిరం ,శేష్రారాయన్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతులకు సన్మానం

**జన్నారం, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ దంపతులను చిందం పోచయ్య సత్తవ్వలను ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు సింధం చంద్రయ్య మాట్లాడుతూ పోచయ్య దంపతులు గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారని అలాంటి దంపతుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకుంటే బాగుంటుందన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా సాధారణ జీవనం సాగించిన ఈ దంపతులను గ్రామంలో ప్రతి ఒక్కరిలో మంచి వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వారన్నారు. సన్మానించిన వారిలో మున్నూరు కాపు సంఘం సభ్యులు సింధం శ్రీనివాస్, దాసరి వెంకటేష్, కమల శ్రీనివాస్, వేముల నాగేష్, పురం శెట్టి లచ్చయ్య, గుండ నరసయ్య, చిందం గోపాల్, కమ్మల భూమయ్య, నీలం శేఖర్, వేముల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కురవాలని హనుమాన్ ఆలయంలో నీళ్లభిషేకం

**చింతలమానేపల్లి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడం లేదని, దేవత మూర్తులకు నీళ్లభిషేకం చేస్తే వర్షం కురుస్తుందని పెద్దలు చెప్పడంతో గ్రామస్తులు, పెద్దలు కలిసి హనుమంతుని విగ్రహానికి శుక్రవారం, శనివారం, ఆదివారాలు నీళ్ల అభిషేకం చేశారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా నీళ్ళభిషేకం చేస్తున్నందున ఈ సంవత్సరం కూడా పాత హనుమాన్ ఆలయంలోని హనుమంతుని విగ్రహానికి 361 బిందెలతో నీళ్ళభిషేకం చేశారు. ఇలా ఆలయాల్లోని దేవతామూర్తుల విగ్రహాలకు నిళ్ళభిషేకం చేస్తే వర్షం కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉంటారని, రెండు రోజులు నీళ్ళభిషేకం చేయడంతో వర్షం పడిందని, సంతోషంగా ఉందని మూడవ రోజు కూడా నీళ్లభిషేకంను కొనసాగించామని పెద్ద మనుషులు, గ్రామస్తులు తెలిపారు.



జన్నారంలో

## ఘనంగా విజయదశమి వేడుకలు

**జన్నారం, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో విజయదశమి వేడుకలను శనివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి పండుగ శనివారం రావడంతో కొంత పండుగ వాతావరణం కనిపించలేదు. ఒక్క పొద్దులు ఎక్కువ మంది ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అన్ని వర్గాల ప్రజలు మాత్రం శనివారం రోజునే వేడుకలను జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాల సమీపాలలో ఏర్పాటుచేసిన జమ్మి చెట్టు వద్ద వేద బ్రాహ్మణులు పూజలు చేసిన అనంతరం చెట్టు ఆకులను బంగారంగా భావించి ఆకులను ఒకరితో ఒకరు అందజేసుకొని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దసరా పండుగకు భారతీయ సంస్కృతిలో ఉన్న విశిష్టత చాలా విస్తృతం, భిన్న ప్రాంతాలలో భిన్న రూపాల్లో జరుపుకున్నారు. విజయదశమి రాముడు రావణుడిని జయించి సీతను విముక్తి చేసిన రోజుగా పరిగణించబడిందని పలువురు పూజారులు చెబుతున్నారు. రావణుడి మరణం దుర్మార్గం పై ధర్మం సాధించిన విజయమని చెబుతున్నారు. అలాగే దసరా సమయంలో ఆయుధ పూజ చేయడం ఒక ముఖ్యమైన ఆచారం. ఇది ముఖ్యంగా యుద్ధకళ పరికరాలు, పనిముట్లు, పుస్తకాలు, వాహనాలు, మొదలైన వాటిని శుభ్రం చేసుకుని, పూజించారు. జన్నారంలోని ట్రాన్స్ కో కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అలాగే రామాలయం ఆవరణలో, వినాయక నగర్, తదితర ప్రాంతాలలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ వేడుకల్లో తాజా మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, మాజీ



జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, గుండవరపు మధుసూదన్ రావు, గుర్రం రాజారాంరెడ్డి, నాయకులు సిటిమల భరత్ కుమార్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సుతారి వినయ్ కుమార్, సులువ జనార్ధన్, మిక్కిలినేని రాజశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కష్టానికి ప్రతిఫలం ఒకేసారి రెండు ఉద్యోగాలకు సాధించిన యువకుడు

**గుడిహత్నూర్: అక్టోబర్, 13, మేజర్‌న్యూస్:**

చదివిన చదువుకు సార్ధకత ఉండాలన్న తన తల్లి కష్టపడి చదివించి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్న ప్రభుత్వ కొలువు సాధించే వరకు విశ్రమించేదే లేదని పట్టుబట్టి రెండు ఉద్యోగాలు సాధించాడు మండల కేంద్రానికి చెందిన కళ్ళెపెల్లి ప్రసాద్ రాజు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రసాద్ రాజు తండ్రి చిన్నతనంలోని మరణించడంతో తల్లి కూలి పనికి వెళ్లి కష్టపడి చదివించింది.తల్లి పడిన కష్టాన్ని వృధాగా పోనివ్వకుండా సంవత్సరం పాటు ఇంట్లోనే కష్టపడి చదివి విద్యుత్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కంకంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాన్ని సాధించాడు. అనంతరం డిఎస్సి- 2024లో ఎస్జిటి ఉద్యోగాన్ని సాధించాడు.ఒకసారి లక్ష్యం నిర్దేశించుకుంటే వెనకడుగు వేయకుండా ఉద్యోగం సాధించే వరకు పట్టుదలతో ముందుకెళ్లాలనే సంకల్పంతో కష్టపడి చదివి తనకు ఇష్టమైన ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుసాధించినందుకు సంతోషంగా ఉందని ప్రసాద్ రాజు అన్నాడు. ప్రసాద్ రాజు ఉపాధ్యాయ కొలువు సాధించడంతో పలువురు అతనిని అభినందించారు.



దుర్గా మాత దీవెనలు

## అందుకున్న గజానంద్ నాయక్

**జైనూర్ అక్టోబర్ 13 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన దుర్గమాతను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ దర్శించుకొని దీవెనలు అందుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలను అందించాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, పీసా చైర్మన్ రాథోడ్ సికిందర్, డాక్టర్ అరవింద్, రాథోడ్ దత్తరామ్,పిడి విశ్వనాథ్, హరిచంద్ టీచర్, విలాస్ ఆడే, రాథోడ్ రామారావు, అశ్విన్ ఆడే, సంజయ్ ఆడే రాథోడ్ గజేందర్,అవినాష్ ఆడే, సంతోష్,అశ్విన్,రాథోడ్ విజయ్, రాథోడ్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి పీడిత ప్రజల గుండెల్లో

# గూడు కట్టుకున్న గుండా మల్లేష్

మొదటి పేజీ తరువాయి...

లారీ డ్రైవర్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం వ్యవసాయ కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు, సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడే నాయకుడి వరకు కొనసాగిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీపీఐ కార్యదర్శి పదవి నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా, నాలుగు సార్లు శాసనసభ్యుడిగా గెలిచిన మల్లేశ్ ఒకసారి సీపీఐ శాసనసభాపక్ష నేతగా అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించారని వివరించారు. బెల్లంపల్లి పట్టణ ప్రజలతో 1969 నుండి విడదీయరాని అనుబంధం ఉందనీ, 1983లో సీపీఐ అభ్యర్థిగా ఆసిఫాబాద్ నుంచి పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యారు. అనంతరం 1985,1994,2009లో ఆయన విజయం సాధించారు. 2009లో బెల్లంపల్లి నుంచి గెలిచిన ఆయన సీపీఐ శాసనసభాపక్ష నేతగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమంలో గుండా మల్లేశ్ కీలకపాత్ర పోషించారనీ, కేసీఆర్, జయశంకర్, అసదొద్దీన్ ఓవైసీ, సీపీఐ నారాయణల తో కలిసి శ్రీకృష్ణ కమిటీతో జరిగిన చర్చలలో పాల్గొని తెలంగాణ ప్రజలకు ఉండే చప్పుడును వినిపించారని పేర్కొన్నారు. పలుమార్లు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసిన బృందంలోనూ ఉన్నారని చెప్పారు. తెలంగాణ జేఏసీ, సింగరేణి జేఏసీ, ప్రతిపక్ష పార్టీలు, జర్నలిస్టులతో కలిసి సింగరేణిలో నిర్వహించిన తెలంగాణ సాధన సభలు, ఉద్యమాలలో నేరుగా పాల్గొన్నారని తెలిపారు. 2020 అక్టోబర్ 13న గుండా మల్లేష్ అనారోగ్యంతో మృతి మృతి చెందడం తాడిత పీడిత అణగారిన వర్గాల తో పాటు సింగరేణి కార్మికులకు తీరని లోటుగా ఏర్పడిందని పేర్కొన్నారు. భౌతికంగా మన మధ్య లేకపోయిన వారి పోరాట పటిమ,ఆశయాల సాధన కోసం మనందరం పోరాడి అసమానతలు లేని సమాజం తీసుకురావడమే మనం గుండా మల్లేష్ అర్పించే నిజమైన నివాళి అని వెల్లడించారు.

### బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

బతుకమ్మ పండుగ మన పూర్వీకుల నుండి తరతరాలుగా సాంప్రదాయబద్ధంగా మహిళలు రకరకాల పూల తో బతుకమ్మ పండగ వేడుకలు మన తెలంగాణ ప్రాంతంలో ఘనంగా



నిర్వహిస్తారు ఆదివారం రోజున ఎమ్మెల్యే సొంత గ్రామమైన రాజురాలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆడపడుచులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బతుకమ్మ వేడుకలలో పాల్గొని సందడి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ లు జరుపుకునే పండుగలలో బతుకమ్మ వేడుక ఒకటని అన్నారు. నియోజకవర్గంలోని మహిళలకు దసరా సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రజలు మహిళలు తదితరులు ఉన్నారు.

### ఎస్జీటీ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం

**రెబ్బెన,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చెందిన ఎరబోతుల కళ్యాణి డీఎస్సీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్జీటీ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించారు.సాధారణ మధ్య తరగతి కుటుంబం అయినా నగేష్ సునీతల ప్రథమ కుమార్తె కళ్యాణి చిన్నప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి మొదట కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి ఉపాధ్యాయ వృత్తి మీద ఉన్న మక్కువతో కానిస్టేబుల్ ఉద్యోగం వదులుకుని టీచర్ ఉద్యోగం సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.తన ఉద్యోగ సాధన లో భర్త గజ్జల సురేష్ సహకారం మరవలేనిది అని తెలిపారు.కళ్యాణి గారి విజయం గ్రామానికి గర్వకారణం అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం అభయాంజనేయ స్వామి భారీ విగ్రహం నుండి ప్రధాన ఆలయం వరకు అర్చకులు



పూర్ణ కళశంతో మంత్రోత్సవాల మధ్య శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు వరుల శిరీష్ శరచమ ఆధ్వర్యంలో శమీ వృక్షపుజను చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉత్సవ కమిటీ వేదికపై ఆలయ గౌరవాధ్యక్షులు అరిగెల నాగేశ్వరరావు , మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్లు చిలువేరు వెంకన్న, గాదివేని మల్లేష్ , ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి నపిన్న వివేక్, ఉపాధ్యక్షులు మురళీధర్ గౌడ్ డా. రమేష్ ,కమిటీ ప్రముఖులు ఎకరాల శ్రీనివాస్,గద్దల వెంకటేశం,మధుకర్, రాధాకృష్ణచారి, ప్రహ్లాద్, సుధాకర్, నారాయణ మూర్తి, రాజశేఖరచ, లక్ష్మణ మూర్తి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొనగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ దాసరి వేణు వేదికనలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అరనను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రుని ఎంపిక, విజయదశమి కానుకగా 10 గ్రాముల బంగారం లక్కీ డ్రాను నిర్వహించారు. శ్రీ రామచంద్రుడిగా నరసింహ స్వామి, బంగారం విజేతగా బి. శ్రీనివాస్ ఎంపికయ్యారు. ప్రముఖులు పాల్గొనగా శ్రీరామచంద్రుని చేతుల మీదుగా రావణ దహన కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ వేల సంఖ్యలో పాల్గొని భక్తిని చాటారు . వేదిక పై కళాకారుల సాంస్కృతి కార్యక్రమాలు, సంగీత విభావరి భక్తులను ఆకట్టుకుంది. డీఎస్పీ కరుణాకర్, సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తుతో విజయదశమి వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారు. ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### అంగరంగ వైభవంగా దుర్గాదేవి వార్షికోత్సవాలు

**రెబ్బెన,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండల సంబాల గ్రామంలో దుర్గాదేవి వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటిసారిగా నిత్యాన్నదాన కార్యక్రమాలు నిర్వర్తించాలని ముందుకు వచ్చి 9 రోజులు రోజుకు ఒకరు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేసారు. ఇంతటి గొప్ప సంకల్పాన్ని విజయవంతం చేసిన ప్రతి దంపతులకు ధన్యవాదాలు తెలియచేస్తూ గ్రామ పెద్దల సమక్షంలో కమిటీ వారు సన్మానాలు చేసారు. అనంతరం గ్రామ ప్రజల మధ్యలో అమ్మవారి ఊరేగింపును శాంతియుతంగా,భక్తి శ్రద్దలతో, మహిళల నృత్యాలతో ఘనంగా ఊరేగింపు చేసి చివరగా అమ్మవారికి వీడ్కోలు తెలిపారు. ఈ సారి యువతను ముందు ఉంచి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది - బలరాం జాదవ్

**బోథ్, అక్టోబర్ 13సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం బోథ్ మండల కేంద్రం సమీపంలో గల యూ టర్న్ పాఠశాలలో ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలమన్నారు, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. తాజా డీఎస్సీ ఫలితాల్లో అత్యధిక ఉద్యోగాలు బోథ్ మండలంకు రావడం అభినందనీయమన్నారు. రానున్న డీఎస్సీ లో మరింత మంది అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు సంపాదించాలని వారి ప్రిపరేషన్ కు సంబంధించి కావాల్సిన మెటీరియల్, సలహాలు,సూచనలను అందివ్వడానికి తను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. కాగా ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించిన తమను గుర్తించి గౌరవించిన బలరాం జాదవ్ కు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబ సభ్యులతో పాటు అల్లం సాయికృష్ణ, అదేపు నరేష్, ఉసికెల కార్తీక్ రమణ గౌడ్ గోడిసెల తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు


### - ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులతో పాటు(ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం) పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు గలవారు గల అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి ఒక్కో పీరియడ్ కు 390 రూపాయల చొప్పున రోజుకు గరిష్టంగా 4 పీరియడ్లను ఇవ్వడం జరుగుతుందని, గరిష్టంగా నెలకు 72 పీరియడ్లకు గాను 28,080 రూపాయల రెమ్యూనరేషన్ లభిస్తుందని వివరించారు.

### దరఖాస్తుకు సర్టిఫికెట్లు జతచేయండి..

కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డీ, నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు, లోకల్




సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ని కార్యాలయంలో ఈనెల 16వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని సూచించారు.

సూర్య

సోమవారం 14 అక్టోబర్ 2024

చెడుపై మంచి సాధించిన విజయానికి

# గుర్తుగా విజయదశమి

## - జిల్లా ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్ ,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా శక్తికి రూపమైనటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారం నందు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్., పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ పెట్రోల్ పంప్‌లో కూడా జిల్లా ఎస్పీ పూజ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ పంపు 20 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కాకుండా అందరి విజయ దశమి బోనస్‌ను ఎస్పీ స్వయంగా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులుకు,ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపినారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ముఖ్యంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గ మాత విగ్రహాల నిమజ్జనంను కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్య నారాయణ, ఎఎస్పీ అవినాష్ కుమార్, ఇన్సపెక్టర్లు ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, రామ కృష్ణ, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రాంనిరంజన్, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్ఐ లు, సాయుధ ధళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**భైంసా రూరల్,అక్టోబర్ 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో విజయదశమి ఉత్సవాలను గ్రామస్తులు



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి ఆలయ ప్రాంగణంలో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏటా వివిధ గ్రామాల ప్రజలు తమ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ మాతకు కోడిపుంజులను మొక్కులుగా చెల్లించి భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

ఘనంగా జరుపుకున్న

# ధర్మ చక్ర పరివర్తన దినోత్సవం

**ఇచ్చోడ అక్టోబర్ 12 సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుబ్బాక సుభాష్ ఆ ధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పంచశీల జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం



అధ్యక్షులు దుబ్బాక సుభాష్ మాదిగ. ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల భూమయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ నాయకులు చిట్టి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. కల్లెపల్లి రాజు మాదిగ. కాశపాకవిష్ణు మాదిగ. ఆరేపల్లి రవి మాదిగ. ముదుగు శ్రీను మాదిగ. రేణికుంట సురేష్ మాదిగ. మచ్చ గంగయ్య మాదిగ. విశ్రాంత ఉద్యోగి కొత్తూరు లక్ష్మన్ మాదిగ. మచ్చ పోశెట్టి మాదిగ. ఉద్యోగస్తులు కోలపాక నాగేశ్వరరావు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న

# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ,13అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవ వేడుకలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ విజయదశమి ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, ఆకాంక్షించారు. అనంతరం రావణాసుర దహనం చేశారు. సనాతన ధర్మానికి హిందూ ధర్మ రక్షణకు సైనికుడిలా పనిచేస్తాం, హిందు ధర్మం రక్షణకు అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘానికి పట్టింపు లేదు

## - స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయిన గుర్తింపు సంఘం - సిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.**

గుర్తింపు సంఘానికి కార్మిక సమస్యలపై పట్టింపు లేక ఒక స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయిందని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఏరియా



సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాజమాన్యం నిర్వహించిన ఎన్నికలలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచి నేటికీ 9 నెలలు గడిచినా సిఐటియు చేసిన పోరాటం మేరకు యాజమాన్యం రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇచ్చి, ప్రతి నెల రెండవ మంగళవారం ఏరియా లెవెల్ లో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పి సర్కులర్ ఇచ్చినప్పటికి, గెలిచిన సంఘం స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడాల్సిన కార్మిక సమస్యలపై పట్టింపు లేకుండా యాజమాన్యం నిర్వహిస్తున్న బడాఖానాను వ్యతిరేకిస్తున్నామంటూనే కార్యక్రమాల్లో వేదికలపై ఉంటున్న తీరు సరైనది కాదని, ఇప్పటికే లాభాల వాటా విషయంలో గుర్తింపు సంఘంగా విఫలమయ్యారని, ఇప్పటికైనా మీకున్న రెండు సంవత్సరాల కాలంలో సమస్యలపై పట్టింపు లేక ఒక స్ట్రక్చర్ మీటింగ్ ను కోల్పోయారని అన్నారు. యాజమాన్యంతో మాట్లాడి కార్మిక సమస్యలైన కాసిపేట గనులకు వెళ్లే రహదారిని బాగు చేయించాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, క్వార్టర్ లేని కేకే ఓసిపి కార్మికులకు ఇంటికిరాయి చెల్లింపు, కేకే-1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయి వైద్యులతో పాటు రక్త పరీక్షలు నిర్వహించడానికి పాథాలజిస్టును నియమించి ఆస్పత్రిని అప్ గ్రేడ్ చేయాలని, ఏరియాలోని అన్ని గనులపై కార్మికుల వస్తువులు భద్రపరుచుట కొరకు సేఫ్టీ లాకర్ల ఏర్పాటు చేయాలని, క్లర్కుల కొరకు ఆఫీసులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, క్వార్టర్లలో ఉంటున్న ఇతరులను ఖాళీ చేయించాలని, కార్మిక కాలనీలలోని రోడ్లు బాగు చేయించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని, సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చలికాలంకు ముందే గరంకోట్లు ఇప్పించాలని, కార్మికుల వివరాలన్నీ ఆన్లైన్ చేసిన మేరకు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ కొరకు నిర్ధారణ కోసం సంబదిత గని మేనేజర్ సంతకంతో కూడిన ఐడి ప్రూఫ్ ను ఆపివేయాలని, గత నెల నుండే జనరల్ మజ్దూర్ ఇస్తున్నామనే మేరకు వెంటనే జనరల్ మజ్దూర్ లెటర్లు ఇవ్వాలని సైతం వెంటనే ఇవ్వాలని, కార్మికులపై పని ఒత్తిడి తగ్గించేలా చూడాలని కోరుతూ, ముందుగానే నోటీసు ఇచ్చి ఈ నెలలో స్ట్రక్చర్ మీటింగ్ లు ఏర్పాటు చేసి ఏరియా సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేశారు.